క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం



బాక్సులో పోస్టు కార్డులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

విజయనగరం ఫోర్ట్: నగరంలోని డీసీసీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు పోస్టు కార్డు ఉద్యమాన్ని సోమవారం చేపట్టారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై భారత్ సత్యాగ్రహ కార్యక్రమంలో భాగంగా పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టినట్లు డీసీసీ అధ్యక్షుడు సరగడం రమేష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూడి శ్రీనివాసరావు, సీటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రాజ్యవర్ధన్, మూగడ వెంకటరమణ, అప్పల నాయుడు, రాధాకృష్ణ, సూర్యనారాయణ, చంద్రశేఖర్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

కాలువ నిర్మించాలంటూ వినతి..



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

భోగాపురం: వాడుకనీరు పోయేందుకు వీలుగా కాలువ నిర్మించాలని ముంజేరు వాసులు కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎంపీడీఓ దాసరి బంగారయ్యకు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూడిక నూకరాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు మాట్లాడుతూ, వాడుక నీరు రోడ్డుకు మీదకు రావడంతో దోమలు ప్రబలి అంటురోగాలు విజృంభిస్తున్నాయన్నారు. సిద్ధార్థనగర్ కాలనీ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో కాలువ నిర్మిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. దీనిపై ఎంపీడీఓ బంగారయ్య స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏపీఓ ఆదిబాబు, తదితరులు పాల్గొన్నారు.

హోమియో వైద్యానికి పెరుగుతున్న ఆదరణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ వరప్రసాద్

విజయనగరం ఫోర్ట్: హోమియో వైద్యానికి ఆదరణ పెరుగుతోందని సీనియర్ హోమియో వైద్యాధికారి జి. వరప్రసాద్ తెలిపారు. ప్రపంచ హోమియో దినోత్సవాన్ని సోమవారం స్థానిక హోమియో వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోలో పరిష్కారం ఉందన్నారు. గతంలో కంటే హోమియో వైద్యశాలకు వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ ఆయుర్వేద వైద్యాధికారి ధనుంజయ, డాక్టర్ స్వప్న, పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం అందజేస్తున్న సర్పంచ్ వరలక్ష్మి, తదితరులు

పూసపాటిరేగ: వివిధ రకాల రుగ్మతలతో బాధ పడుతున్న వ్యక్తులకు ప్రభుత్వం పౌష్టికాహారం పంపిణీ చేయడం ఆనందదాయకమని చల్లవానితోట సర్పంచ్ పతివాడ వరలక్ష్మి అన్నారు. మండలంలోని చల్లవానితోటలో రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులకు సర్పంచ్ చేతులు మీదుగా ప్రభుత్వం సమకూర్చిన పౌష్టికాహారాన్ని సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెల్లివలస పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలి

విజయనగరం పూల్‌బాగ్: విద్యార్థి నేతలపై సస్పెన్షన్ ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ వెంకటేష్, పి. రామ్మోహనరావు డిమాండ్ చేశారు. అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ నుంచి విద్యార్థి నేతలను సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ సోమవారం స్థానిక కోట జంక్షన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అక్రమాలకు పాల్పడిన హెచ్‌ఓడీని ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలను సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ పావని, చిన్నబాబు, రాము, రామకృష్ణ, రవి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో.. ఇంటింటా వెలుగులు

- ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు
- కొనసాగుతున్న 'జగనన్నే మా భవిష్యత్..' కార్యక్రమం

నెల్లిమర్ల రూరల్:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటా వెలుగులు కనిపిస్తున్నాయని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని మొయిద విజయరామపురంలో జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగనన్న గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. నాడు పాదయాత్రలో ప్రజల కష్టాలు దగ్గరుండి చూసి అనేక హామీలు ఇచ్చారని.. అధికారం చేపట్టాక అన్ని హామీలనూ నెరవేర్చారని తెలిపారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు అందరికీ ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ఎన్నో కుట్రలు చేస్తున్నాయని.. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మళ్లీ రాబోయేది వైఎస్ జగన్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. అనంతరం ఇంటింటికీ జగనన్న స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో సర్పంచ్ అట్టాడ కృష్ణ, కన్వీనర్ అట్టాడ శ్రీనివాసరావు, కనకారావు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో అర్హులందరికీ న్యాయం జరుగుతుందని ఎంపీపీ అంబళ్ల సుధారాణి అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించి, ప్రజాభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములనాయుడు, జేసీఎస్ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సుభిక్షం

భోగాపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సుభిక్షంగా ఉన్నట్లు ప్రజలు తెలియజేశారు. దల్లిపేట పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దల్లి కాంత, దల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల రూరల్: మొయిదలో ఇంటి గోడకు ప్రచార స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు

అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారు..

విజయనగరం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధిని ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారని 40వ వార్డు కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మి అన్నారు. 40వ వార్డు పరిధిలో జగనన్నే మా భవిష్యత్... కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కన్వీనర్ రమేష్, వార్డు ప్రతినిధులు రెయ్యి శంకర్ రెడ్డి, రౌతు శ్రీను, కొట్యాడ వాసు, తదితరులు పాల్గొన్నారు.

పినవేమలిలో..

విజయనగరం రూరల్: మండలంలోని పినవేమలి గ్రామంలో సర్పంచ్ పి.సాయివెంకట్ సంతోష్ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు ఆదిబాబు, అప్పారావు, ప్రసాద్, పడాల సత్తిబాబు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ..

పూసపాటిరేగ: అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ మహంతి కల్యాణి అన్నారు. మండలంలోని రెల్లివలస, పూసపాటిరేగ,కోనాడ, కుమిలి, గోవిందపురం, వెంపడాం, కందివలస, పతివాడ, తదితర గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పతివాడ అప్పలనాయుడు, మహంతి శ్రీనివాసరావు, పుప్పాల లక్ష్మీనారాయణ, మహంతి జనార్దనరావు, మహంతి లక్ష్మణరావు, సీతారాం, అమర గురువులు, దాడిశెట్టి త్రినాథరావు, దాడిశెట్టి గోవింద, దారపు లక్ష్మణరెడ్డి, బొడ్డు ఎల్లాజీ, గుజ్జు సురేష్‌రెడ్డి, పడాల శ్రీధర్, గాబు సూరప్పన్నరెడ్డి, డి. సునీత, ఈశ్వరరావు, పట్టెపు శ్రీనివాసరావు, జనపాల అప్పారావు, పిన్నింటి కుమార్, పిన్నింటి ఎల్లంనాయుడు, దేశెట్టి గణేష్, చాపల సత్తిబాబు, పిన్నింటి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల రూరల్: ఒమ్మి గ్రామంలో సంక్షేమ పథకాల అమలుపై అభిప్రాయం అడిగి తెలుసుకుంటున్న ఎంపీపీ అంబళ్ల సుధారాణి



భోగాపురం: లబ్ధిదారులకు బ్రోచర్ అందజేస్తున్న గృహసారథులు



విజయనగరం టౌన్: 40వ వార్డులో జగనన్నే మా భవిష్యత్.. కార్యక్రమంలో పాల్గొన్న బోనెల ధనలక్ష్మి, తదితరులు



విజయనగరం రూరల్: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్, తదితరులు



పూసపాటిరేగ : అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు



దెంకాడ: అక్కివరంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి మాట్లాడుతున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ తదితరులు



దెంకాడ: గొలగాంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఎంపీపీ వాసుదేవరావు,సర్పంచ్ అప్పలనాయుడు తదితరులు

చురుగ్గా..

దెంకాడ: జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం గ్రామాల్లో చురుగ్గా జరుగుతోంది. మండలంలోని గొలగాం, కొండరాజుపేట, అక్కివరం, బంగార్రాజుపేట, జొన్నాడ, తదితర గ్రామాల్లో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు బూర్లె అప్పలనాయుడు, కంది కిరణ్‌కుమార్, సరగడ కల్యాణి, పోలిపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు బాలి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు సాడి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు



కామాక్షినగర్‌లో నూతనంగా నిర్మించిన రోడ్డును ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, తదితరులు

- పనులు ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, నగర మేయర్

విజయనగరం: నగర ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా అభివృద్ధి పనులు శరవేగంగా చేపడుతున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 38, 41, 42 డివిజన్‌లలో రూ. 35.15 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి సోమవారం ప్రారంభించారు. 38వ డివిజన్‌లోని ఉడా కాలనీ ఫేజ్ 3 ప్రాంతంలో గల పార్కులో రూ.5.75 లక్షలతో చేపట్టిన వాకింగ్ ట్రాక్‌ను.. రూ. 6.50 లక్షలతో నిర్మించిన పార్క్ ప్రహరీని ప్రారంభించారు. అలాగే 41వ డివిజన్‌లో రూ.4.65 లక్షల రూపాయలతో.. సంజీవ్‌నగర్ కాలనీలో రూ.8.1 0 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లను కూడా ప్రారంభించి, ప్రజా వినియోగంలోకి తీసుకువచ్చారు. 42వ డివిజన్ కామాక్షినగర్‌లో రూ.10.15 లక్షలతో చేపట్టిన రహదారిని ప్రారంభించారు. అంతకుముందు ఉడా కాలనీ ఫేజ్ త్రీలో పార్క్‌కు ఆనుకొని ఉన్న వాటర్ ట్యాంక్ అపరిశుభ్ర వాతావరణంలో ఉండడంపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అధికారులపై మండిపడ్డారు. ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, కార్పొరేటర్ పిన్నింటి కళావతి మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శంకుస్థాపనలు చేయడమే కాకుండా ప్రారంభోత్సవాలను కూడా వారోత్సవాలుగా జరుపుకోవడంపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. దీనివల్ల అనేక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కొరత తీరుతోందని చెప్పారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలను వీఎస్ ప్రసాద్ ఖండించారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు మరోసారి గుర్తుచేయడం తప్పా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తొగురోతు సంధ్యారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నింటి సూర్యనారాయణ, నారాయణప్పుడు, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ దాట్ల శ్రీకాంత్



రోగులను తనిఖీ చేస్తున్న డాక్టర్

విజయనగరం: ప్రస్తుతం ప్రబలుతున్న వైరల్ జ్వరాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పట్టణానికి చెందిన డాక్టర్ దాట్ల శ్రీకాంత్ బాబు సూచించారు. పట్టణంలోని దాసన్నపేట పౌర సరఫరాల గొడౌన్ ప్రాంతంలో క్షత్రియ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్‌బాబు మాట్లాడుతూ, ప్రస్తుతం వైరల్ జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ముఖ్యంగా తీర్థయాత్రలు, జాతర్లకు వెళ్లి వచ్చిన వారు జ్వరం బారిన పడి, మూడు రోజులైన తగ్గకపోతే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కాచి వడబోసిన నీటినే తాగాలన్నారు. వైద్యశిబిరాన్ని ప్రారంభించిన చిట్టిబాబురాజు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి వర్గాల వారికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోష్‌రాజు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ ధర్నా



కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్న కరకవలస ఇందిరమ్మ కాలనీ వాసులు

విజయనగరం: నగర శివారు ప్రాంతమైన కరకవలస ఇందిరమ్మ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఐద్వా, పట్టణ పౌర సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు రెడ్డి శంకరరావు, పి.రమణమ్మ మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పట్టాలిచ్చి నిర్మించిన ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రజలకు అవసరమైన తాగునీటి సదుపాయాన్ని కల్పించాలని కోరారు. కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంతో పాటు పాఠశాల ఏర్పాటు చేయాలని, సచివాలయ సేవలు అందించాలని డిమాండ్ చేశారు. అయితే కాలనీవాసుల సమస్యలపై ఈనెల 12న చర్చించేందుకు అధికారులు హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు పూలే

విజయనగరం టౌన్: అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటూ మహిళాభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని శ్రీనివాసా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి ఆర్‌బీ రామానాయుడు అన్నారు. స్థానిక గాజులరేగ నారాయణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో అకాడమీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే వేషధారణలో రామానాయుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్త్రీ, బాలికల విద్యకు కృషి చేసిన గొప్ప దార్శనికుడు పూలే అని కొనియాడారు. అనంతరం పూలే జీవితచరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ మొయిద నారాయణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



పూలే వేషధారణలో విద్యార్థులతో ముచ్చటిస్తున్న రామానాయుడు

అభివృద్ధి పనుల పరిశీలన



బాలాజీ జంక్షన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: నగరంలోని బాలాజీ జంక్షన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సోమవారం సాయంత్రం పరిశీలించారు. కార్పొరేషన్ హోదా దక్కించుకున్న విజయనగరంలో ప్రధాన జంక్షన్‌ల అభివృద్ధి పనుల్లో భాగంగా బాలాజీ జంక్షన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. జంక్షన్ మధ్యలో మార్బుల్స్‌తో గోడను నిర్మించడంతో పాటు చుట్టూ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో రెయిలింగ్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నూతన విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు జరుగుతున్న పనులను కార్పొరేషన్ కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.శ్రీనివాసరావులతో కలిసి కోలగట్ల పరిశీలించారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ముద్దాడ మధు, అంబేడ్కర్ అందరివాడు సాధన సమితి ప్రతినిధి బొంగ భానుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

'స్పందన'తో సమస్యలకు చెక్



అధికారులకు దరఖాస్తు అందిస్తున్న అర్జీదారుడు

విజయనగరం రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం మండల స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీడీఓ గంటా వెంకటరావు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మండల, గ్రామ స్థాయి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, సచివాలయ పరిధిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. అలాగే గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మండల స్థాయి స్పందన కార్యక్రమంలో అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చింతా బంగార్రాజు, ఈఓపీఆర్డీ డి.తిరుపతినాయుడు, మండల శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలనలో తేడా వివరించండి..

నెల్లిమర్ల: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాల పాలనలో తేడాను వివరించాలని నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో వార్డు వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ వివరించాలన్నారు. బ్రోచర్‌లోని 14 అంశాలపై పట్టణవాసుల అభిప్రాయాలను సేకరించాలని సూచించారు.

సమావేశంలో నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, నగర పంచాయతీ కో ఆప్షన్ సభ్యురాలు మాత సంధ్య, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, స్థానిక పెద్దలు పొంద్రంకి సత్యనారాయణ, పోలుబోతు నారాయణమూర్తి, నల్లి శ్రీనివాసరావు, కనకల హైమావతి, తుమ్ము నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

ప్రభుత్వ పాలనపై సంతృప్తి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 20వ డివిజన్ బుచ్చన్న కోనేరు, పైనల వీధి, తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోలగట్ల, తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని పథకాలు అందుతున్నాయని, మౌలిక వసతులు కూడా కల్పించారని ప్రజలు చెప్పడంతో ఎమ్మెల్యే, తదితరులు ఆనందం వ్యక్తం చేశబూరు. అనంతరం కోలగట్ల వీరభద్రస్వామి మీడియాతో మాట్లాడుతూ, స్థానిక సమస్యలను తెలుసుకుని వెంటవెంటనే పరిష్కరిస్తుండడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. బుచ్చన్నకోనేరు ప్రాంతం గతంలో దుర్గంధభరితంగా ఉండేదని, లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రజా అవసరాలను తీరుస్తూ సంపూర్ణ మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలు గతంలో తాగునీటికి అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని.. అటువంటి పరిస్థితుల్లో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆ కార్యక్రమానికి కూడా ప్రజా స్పందన బాగా వస్తోందని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేయాలన్న సంకల్పంతో ప్రజలు ఉన్నారన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు, పైడితల్లమ్మ దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబరు సక్కా జ్యోతి, జోనల్ ఇన్‌చార్జి కాళ్ల సూరిబాబు, డివిజన్ అధ్యక్షుడు పచ్చిగుళ్ల కృష్ణమూర్తి, యువజన అధ్యక్షుడు సుధీర్, కనకల గిరి, గుండు విమల, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



పథకాల అమలు తీరును వివరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి